# బుద్ధినే అనుసరించాలి



(భగవాన్ శ్రీ సత్యసాయిబాబా వారి "చిన్నకథ" జగత్ప్రసిద్ధం. అది అన్ని భాషలవారికీ చిన్నకథే. ఆ చిన్నకథలో ఎన్నో, ఎన్నెన్నో భావార్థాలు, గూఢార్థాలు నిక్షిప్తమై వుంటాయి. వాటిని ఆస్వాదించి ఆనందించండి. భగవాన్ శ్రీ సత్యబాబా వారి దివ్యోపన్యాసాల నుండి స్వీకరించిన ఆర్. సీతాలక్ష్మిగారి చిన్నకథ ఆధారముతో— మహర్షి)

ఒక గ్రామములో ఇద్దరు స్నేహితులు ఉండేవారు. అందులో ఒకరు గ్రుడ్డివాడు. మరొకడు కుంటి వాడు. గ్రుడ్డివాడు కుంటివాడిని తన భుజములపై ఎక్కించుకునేవాడు. కుంటివాడు భుజములపై కూర్చుండి "అటు వెళ్ళు ఇటు వెళ్ళు" అని దారి చెబుతుండెడివాడు.

ఒకరోజు వీళ్ళిద్దరూ కలిసి మరొక గ్రామానికి వెళ్ళటానికి నిశ్చయించుకున్నారు. గ్రుడ్డివాడు కుంటివాడిని భుజములపై ఎక్కించుకున్నాడు. వారి ప్రయాణం కొంతదూరం బాగానే సాగింది. ఆ గ్రామ పొలిమేరలో ఒక చిక్కని దోసపాదు కుంటివాడికి కనిపించింది. వెంటనే "అన్నా! ఇక్కడ ప్రక్కనే దోసపాదు వున్నది. దానికి ఎన్నో కాయలు ఉన్నాయి. కొంతసేపు ఇక్కడ ఆగి దోసకాయలు తిందాము. ఆకలి, దాహము తీరతాయి" అన్నాడు. "మంచిదే తమ్ముడు! ముందు నా ప్రశ్నకు సమాధానం చెప్పు. దోసపాదుకు చుట్టు కంచె వున్నదా?" అని అడిగాడు గ్రుడ్డివాడు. "లేదన్నా" అన్నాడు కుంటివాడు. 'పోనీ కాపలా ఎవరైనావున్నారా?' అన్నాడు గ్రుడ్డివాడు.

అప్పుడు కుంటివాడు చుట్టూ పరికించి చూశాడు. ఎవరు కనిపించ లేదు. అదే చెప్పాడు గ్రుడ్డివాడితో "అయితే తమ్ముడు ఆ దోసకాయలు తినడానికి పనికిరావు. అవి చేదు దోసకాయలు. లేకపోతే దాని చుట్టు కంచె వుండేది, లేకపోతే కాపలా అయినా వుండేవారు. మనదారిన మనం పోదాం అన్నాడు గ్రుడ్డివాడు.

కుంటివాడు వినకుండా క్రిందకు దిగి గబగబా కొన్ని కాయలు కోసి పరపరా నమిలాడు. అతని నోరంతా చేదుగా మారిపోయి, బుద్ధితక్కువైందని అంగీకరించాడు.

కుంటివాడు కనిపెట్టలేని విషయాన్ని గ్రుడ్డివాడు కనిపెట్టాడు. ఏ విధంగా? తన బుద్ధి బలంతో. కనుక బుద్ధి ఇంద్రియముల కన్నా గొప్పది. ఇంద్రియములను, మనస్సును, మనస్సును బుద్ధికి స్వాధీనం చేయాలి అని భగవాన్ శ్రీ సాయిబాబా వారు ఉద్బోధిస్తుంటారు.

— మహర్షి.

## బర్త్ డే గ్రీటింగ్స్



పేర్లు: వై.ఎస్. కృప, శిల్ప
పుట్టిన తేదీలు: 19–7–88, 7–7–87
తల్లిదండ్రులు: శ్రీనివాస్, నిరంజని,
చిరునామా: రామ్‌నగర్, హైదరాబాదు–48.



పేరు: యం. నాని,
పుట్టినతేదీ: 1–7–90,
తల్లిదండ్రులు: యం. పూర్ణయ్య, శోభ,
చిరునామా: మొగిలిచర్ల, వరంగల్ జిల్లా.



పేరు: శ్రీనివాస్, రాజేందర్, పుట్టినతేదీ: 9–12–86, 6–12–89, తల్లిదండ్రులు: పట్టుల అంజయ్య, శకుంతల, చిరునామా: వెంకట్రావుపల్లి, జూలపల్లి మండలం.